ఈనాడు
epaper.eenadu.net

# ఆయుర్వేద విధానాలతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న డా. ఎస్.రాజ్యలక్ష్మి

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: ఆయుర్వేద విధానాలను ఆచరించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సమతుల్య జీవనాన్ని కొనసాగించవచ్చని వక్తలు సూచించారు. సైనిక్‌పురి భవన్స్ వివేకానంద కళాశాల సెంటర్ ఫర్ ఎక్సలెన్స్, ఇండియన్ నాలెడ్జ్ అండ్ హెరిటేజ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో 'ఆయుర్వేదం- వెల్‌నెస్' వర్క్‌షాప్ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో డా. ఎస్.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. సంపూర్ణ ఆరోగ్యం, సహజ నివారణ పద్ధతులు, ఆరోగ్య సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంప్రదాయ ఆయుర్వేద పద్ధతులను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. జి.ఎస్.వి.ఆర్.కె చౌదరి, డా. వీణారాణి, అధ్యాపకులు, విద్యార్థి సమన్వయకర్తలు పాల్గొన్నారు.

Date : 23/08/2026 EditionName : TELANGANA( SECUNDERABAD )
PageNo : 03

Title: Ayurveda and Wellness Workshop

Date: 22/08/2026

15 Aug 2026 - Page 4

## సాంకేతికతతో ఖాతాల నిర్వహణలో సమూల మార్పులు



నేరేడ్‌మెట్ ఆగస్టు 14, ప్రభాతవార్త :

## నమస్తే తెలంగాణ

## అకౌంటింగ్‌లో సాంకేతికతకు పెద్దపీట



జాతీయ సెమినార్ కార్యక్రమంలో మాట్లాడుతున్న వివిధ రంగాల వక్తలు

నేరేడ్‌మెట్, ఆగస్టు 14 : డిజిటల్ యుగంలో అకౌంటింగ్ రంగంలో సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలకు ప్రాధాన్యం పెరుగుతోందని వక్తలు పేర్కొన్నారు. సైనిక్‌పురిలోని భవన్స్ వివేకానంద కళాశాలలో వాణిజ్య విభాగం, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో టెక్నాలజీ ఎనేబుల్డ్ ఇన్నోవేషన్ ఇన్ అకౌంటింగ్‌పై జాతీయ సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఓయూ రిజిస్ట్రార్ సీఎంఏ ప్రొఫెసర్ జి. నరేశ్‌రెడ్డి, ఉపన్యాసకుడిగా బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎ. పాట్రిక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.వి.ఆర్.కె. చౌదరి, ఐఏఏ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ ప్రొఫెసర్ డి.ఓబుల్‌రెడ్డి, వింగ్ కమాండర్ టి.కె. రెడ్డి, ప్రొఫెసర్ ఇంద్రకాంతి శేఖర్ పాల్గొన్నారు. రెండు ట్రాక్‌లలో 82 మంది నమోదు చేసుకోగా పలు రాష్ట్రాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరయ్యారు.

15/08/2026 | Hyderabad District | Page : 3
Source : https://epaper.ntnews.com/

Title: One-Day National Seminar on "Technology Enabled Innovations in Accounting"

Date: 14/08/2026

నేటి శుభోదయ
జనరల్
శుక్రవారం | హైదరాబా
24 - 07 - 202
www.netisubhodaya.

## కామర్స్ విద్యా రంగంలో ప్రతిభకు గుర్తింపు

### -డా. డి. సంజీవరావు, డా. ఎల్.వి. కమలాదేవికి ఉత్తమ కామర్స్ అధ్యాపకుల పురస్కారాలు





**నేరెడ్ మెట్, జూలై 23, నేటి శుభోదయ** : ఉన్నత విద్యా రంగంలో విశిష్ట సేవలు, నాణ్యమైన బోధన, పరిశోధనలో కృషికి గుర్తింపుగా ప్రముఖ విద్యావేత్తలు డా. డి. సంజీవరావు మరియు డా. ఎల్.వి. కమలాదేవిలకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రాక్టికల్ అకౌంటెన్సీ (ఐపీఏ) ప్రతిష్ఠాత్మక 'ఉత్తమ కామర్స్ అధ్యాపకుల పురస్కారం' ప్రకటించింది. డా. డి. సంజీవరావుకు 2026 సంవత్సరానికి, డా. ఎల్.వి. కమలాదేవికి 2025 సంవత్సరానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలు దక్కాయి. ఇద్దరూ రెండున్నర దశాబ్దాలకు పైగా కామర్స్ విద్యా రంగంలో సేవలందిస్తూ విద్యార్థుల ప్రతిభ వికాసం, నాణ్యమైన బోధన, పరిశోధన, పాఠ్య ప్రణాళికల రూపకల్పన, అధ్యాపక శిక్షణ కార్యక్రమాలు, విద్యార్థులకు మార్గదర్శకత్వం వంటి అంశాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పరిశోధన ప్రాజెక్టుల్లో చురుకుగా పాల్గొంటూ ఉన్నత విద్యా ప్రమాణాల పెంపునకు విశేష కృషి చేసినందుకు ఈ పురస్కారాలు లభించినట్లు ఐపీఏ పేర్కొంది. ఈ సందర్భంగా డా. డి. సంజీవరావు, డా. ఎల్.వి. కమలాదేవి తమకు సహకరించిన యాజమాన్యం, సహచర అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవాన్ని ఉపాధ్యాయ వృత్తికి అంకితం చేస్తూ, భవిష్యత్తులో కూడా విద్యా సేవలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యా రంగ ప్రముఖులు, అధ్యాపకులు, సహచరులు ఇద్దరు అధ్యాపకులను అభినందిస్తూ, ఈ పురస్కారాలు కామర్స్ విద్యా రంగంలో వారి సేవలకు దక్కిన సముచిత గుర్తింపుగా పేర్కొన్నారు.



## కామర్స్ విద్యా రంగంలో ప్రతిభకు గుర్తింపు

### డా. డి. సంజీవరావు, డా. ఎల్.వి. కమలాదేవికి ఉత్తమ కామర్స్ అధ్యాపకుల పురస్కారాలు





**నేరెడ్ మెట్ జూలై 23 (నేటి మనదేశమ్)** : ఉన్నత విద్యా రంగంలో విశిష్ట సేవలు, నాణ్యమైన బోధన, పరిశోధనలో కృషికి గుర్తింపుగా ప్రముఖ విద్యావేత్తలు డా. డి. సంజీవరావు మరియు డా. ఎల్.వి. కమలాదేవిలకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రాక్టికల్ అకౌంటెన్సీ (ఐపీఏ) ప్రతిష్ఠాత్మక 'ఉత్తమ కామర్స్ అధ్యాపకుల పురస్కారం' ప్రకటించింది. డా. డి. సంజీవరావుకు 2026 సంవత్సరానికి, డా. ఎల్.వి. కమలాదేవికి 2025 సంవత్సరానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలు దక్కాయి. ఇద్దరూ రెండున్నర దశాబ్దాలకు పైగా కామర్స్ విద్యా రంగంలో సేవలందిస్తూ విద్యార్థుల ప్రతిభ వికాసం, నాణ్యమైన బోధన, పరిశోధన, పాఠ్య ప్రణాళికల రూపకల్పన, అధ్యాపక శిక్షణ కార్యక్రమాలు, విద్యార్థులకు మార్గదర్శకత్వం వంటి అంశాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పరిశోధన ప్రాజెక్టుల్లో చురుకుగా పాల్గొంటూ ఉన్నత విద్యా ప్రమాణాల పెంపునకు విశేష కృషి చేసినందుకు ఈ పురస్కారాలు లభించినట్లు ఐపీఏ పేర్కొంది. ఈ సందర్భంగా డా. డి. సంజీవరావు, డా. ఎల్.వి. కమలాదేవి తమకు సహకరించిన యాజమాన్యం, సహచర అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవాన్ని ఉపాధ్యాయ వృత్తికి అంకితం చేస్తూ, భవిష్యత్తులో కూడా విద్యా సేవలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యా రంగ ప్రముఖులు, అధ్యాపకులు, సహచరులు ఇద్దరు అధ్యాపకులను అభినందిస్తూ, ఈ పురస్కారాలు కామర్స్ విద్యా రంగంలో వారి సేవలకు దక్కిన సముచిత గుర్తింపుగా పేర్కొన్నారు.

Title: Commerce Best Faculty

Date: 24/07/2026

ఈనాడు
epaper.eenadu.net

## భవన్స్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

నేరేడ్‌మెట్: భవన్స్ వివేకానంద డిగ్రీ కళాశాలలో శనివారం నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'అఫ్సానా' పేరుతో ఫ్రెషర్స్ డేను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎస్.వి.ఆర్.కె.చౌదరి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యా నైపుణ్యాంతో పాటు క్రమశిక్షణ, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని సూచించారు. అంతకుముందు సీనియర్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రథమ సంవత్సర విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి పురస్కారాలు అందజేశారు.

Date : 19/07/2026 EditionName : TELANGANA ( SECUNDERABAD ) PageNo : 03

Title: Fresher Day

Date: 18/07/2026